అధ్వానంగా ప్రధాన నాలాలు

- చెట్లు, చెత్తాచెదారంతో నిండిన డ్రెయినేజీలు
- సక్రమంగా ప్రవహించని మురుగు నీరు
- నామమాత్రంగా పూడికతీత
- దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న ప్రజలు



రాంనగర్ వద్ద నాలాలో పేరుకుపోయిన సిల్ట్, వ్యర్థాలు

మిర్యాలగూడ టౌన్ : నిత్యం మురుగుపారే నాలాలో చెత్త, వ్యర్థాలు భారీగా పెరుకుపోయాయి. దీంతో నాలాలో పారే పరివాహక ప్రాంతాల్లో దుర్గంధం, దోమలు, అపరిశుభ్రతతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. హనుమాన్‌పేట ప్రధాన నాలా, సీఐటీయూ కార్యాలయం వెనుక భాగం నుంచి రెడ్డికాలనీ, ముత్తిరెడ్డికుంట, వినోభానగర్, సుందర్‌నగర్, గాంధీనగర్ మీదుగా హౌసింగ్‌బోర్డు చెరువులోకి వెళ్లే నాలా పూడికతో నిండింది. అదే విధంగా మరో ప్రధాన నాలా నందిపాడు బైపాస్ నుంచి బంగారుగడ్డ, సీతారాంపురం, షాపునగర్, రాంనగర్, తాళ్లగడ్డ మీదుగా హౌసింగ్‌బోర్డులోకి మురుగునీరు చేరుతుంది. స్థానికులు చెత్త, చెదారాన్ని నిత్యం నాలాలో వేస్తుండటంతో అధ్వానంగా మారింది. మున్సిపల్ అధికారులు ప్రధాన నాలాల్లో తూతూ మంత్రంగా పూడికతీత పనులు చేపట్టినప్పటికీ తిరిగి మళ్లి మొదటికి వస్తుంది.

కాలువలో పిచ్చిమొక్కలు

మున్సిపాలిటీలోని బంగారుగడ్డ, హనుమాన్‌పేటల నుంచి వెళ్లే వరద కాలువ(నాలా)లు, ప్రధాన మురుగు కాలువల్లో వ్యర్థాలు, మట్టి, పిచ్చిమొక్కలతో నిండింది. వరదకాలువల్లో నుంచి మురుగు నీరు సక్రమంగా ప్రవహించకపోవడంతో దుర్వాసన వెదజల్లుతుంది. వర్షాల నుంచి ముప్పు రాకుండా ఉండాలంటే వేసవి కాలంలోనే వరద కాలువలు, మురుగు కాలువల్లో పూడికతీయాలని ప్రజలు కోరుతున్నారు.

నాలాలు శుభ్రం చేయాలి

ప్రధాన నాలాలలో పూడిక అధికంగా ఉంది. వర్షాలు వస్తే చాలా వరకు ముంపునకు గురయ్యే అవకాశం ఉంది. అదే విధంగా ఆ నాలాలలో మట్టితో పాటు ఏపుగా పెరిని చెట్లు ఉన్నాయి. నాలా అదే విధంగా చిన్న మురుగు కాలువలు కూడా సరిగా తీయడం లేదు, అదే విధంగా ఫాగింగ్ కూడా చేయక పోవడంతో దోమలు విపరీతంగా వస్తున్నాయి. తక్షణమే మురుగు కాలువల్లో మట్టిని తొలగించడంతో ఫాగింగ్ చేయాలి.

- జి. శ్రీకాంత్, బంగారుగడ్డ

స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్తా



ప్రస్తుతం వరదకాలువల్లో పెరుకుపోయిన మట్టితో పాటు ఏపుగా పెరిగిన చెట్లను తొలగించే విషయంపై మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్‌తో పాటు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తాం. మురుగు కాలువలతో పాటు ఎక్కడపడితే అక్కడ చెత్త చెదారం వేయకుండా పారిశుద్ధ్య సిబ్బందిని అప్రమత్తం చేస్తాం.

- మహ్మద్ యూసుఫ్, మున్సిపల్ కమిషనర్

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్

పెద్దఅడిశర్లపల్లి : ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం పెద్దఅడిశర్లపల్లి మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆచరణ సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అసెంబ్లీ సాక్షిగా జిల్లా కేంద్రం నుంచి మండల కేంద్రాలకు డబుల్‌రోడ్ ఉన్నాలేవని అబద్దాలు ఆడారాని ఆరోపించారు. నియోజకవర్గంలో తాను మంజూరు చేయించిన రోడ్లనే ప్రారంభోత్సవాలు జరుపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నూతనంగా ఒక్క రోడ్డు కూడా తీసుకురాలేదన్నారు. అంతకు ముందు మండల కేంద్రంలో మాజీ జెడ్పీటీసీ గోవర్ధన్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎల్గూరి వల్లపురెడ్డి, అర్వపల్లి నర్సింహా, సుధాకర్‌గౌడ్, కర్నాటి రవికుమార్, ఎర్ర యాదగిరి, గోలి గిరి, రాయినబోయిన శ్రీను, రమావత్ దామోదర్, అనీల్, పృథ్వీరాజు, రవి పాల్గొన్నారు.

పెట్రోల్ లూజ్ సేల్స్ నిబంధనలకు విరుద్ధం


పెట్రోల్ బంకులో తనిఖీలు నిర్వహిస్తున్న రఘునందన్

చింతపల్లి : పెట్రోల్ బంక్ యజమాన్యాలు బల్క్ లూస్ సేల్స్ నిబంధనలకు విరుద్ధమని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేసి మాట్లాడారు. కొన్ని పెట్రోల్ బంకుల్లో వాళ్లు, డీజిల్, పెట్రోల్‌ను ట్రాక్టర్‌లో వచ్చిన డ్రమ్ముల్లో పోసి పంపిస్తున్నారన్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. ఇలా ఇంధనాన్ని విడిగా పెద్ద మొత్తంలో విక్రయిస్తే..పెట్రోల్ బంక్ యజమానులు ఇంధనాన్ని బ్లాక్ లో అమ్ముకుంటున్నారని జనం భావించే పరిస్థిత తలెత్తగలదని హెచ్చరించారు. పీపాల్లో, డ్రమ్ము ల్లో పెట్రోల్, డీజిల్‌ను పట్టుకుపోయిన వాళ్లు ఇంధనాన్ని అధిక ధరకు అమ్ముకునే అవకాశం లేకపోలేదని అభిప్రాయపడ్డారు. పెట్రోల్ పేలుడు పదార్థాల కేటగిరిలోకి వస్తుందని, అగ్నిమాక పరికరాలు, సాధానాలు ఉన్న ప్రాంగణంలోనే పెట్రోల్‌ను అమ్మాలన్నారు. పెట్రోల్‌ను విడిగా బాటిళ్లలో విక్రయించొద్దని సూచించారు.

క్లుప్తంగా

జిల్లా ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్లు



డిండి : ఈనెల 12న జిల్లా కేంద్రంలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభలో మండల పరిధిలోని తవక్లాపూర్ గ్రామానికి చెందిన నూనె వెంకటేశ్వర్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యర్శిగా ఎన్నికయ్యారు. ఆదివారం నూనె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఎన్నికకు సహకరించన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

సన్న బియ్యం పథకం దేశానికి ఆదర్శం


సన్నబియ్యం లబ్ధిదారులతో కలిసి భోజనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకం దేశానికి అదర్శమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామంలోని హరిజనవాడలో లబ్ధిదారులు ఏర్పాటు చేసిన సహపంక్తి భోజనంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు బి. వెంకట్‌రెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగంట్ల లింగయ్యయాదవ్, మాజీ ఎంపీటీసీ బలరాంనాయక్, మండల నాయకులు మచ్చ వెంకన్న, సుదీర్‌రెడ్డి, శేఖర్ రెడ్డి, అనంతరెడ్డి, సత్యానారాయణరెడ్డి, ఆశ్వీర్వాదం, గోపిరెడ్డి, జాను, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధరకు ధాన్యం కొనాలి


మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

నిడమనూరు : రైస్ మిల్లర్లు ధాన్యం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను డిమాండ్ చేశారు. ఆదివారం నిడమనూరు మండల కేంద్రంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైస్ మిల్లర్లు సిండికేట్‌గా వ్యవహరిస్తూ, వారి ఇష్టానుసారంగా నిర్ణయించిన ధరకు కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు కొమాండ్ల గురువయ్య, నల్లబోతు సోమయ్య, మలికంటి చంద్రశేఖర్, ఆకారపు నరేష్ తదితరులు ఉన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో 'గావ్ చలో-బస్తి చలో'


ఆలయం వద్ద పిచ్చి మొక్కలు తొలగిస్తున్న బీజేపీ నాయకులు

దేవరకొండ : మండల పరిధిలోని తూర్పుపల్లి గ్రామంలోని ముత్యాలమ్మ దేవాలయ ప్రాంగణంలో గావ్ చలో-బస్తి చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ నాయకులు స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో పిచ్చి మొక్కలు తొలగించారు. అనంతరం గ్రామంలోని రేషన్ దుకాణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకూరి నర్సింహ మాట్లాడుతూ ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకంలో భాగంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంభం తిరుపతిగౌడ్, అంకూరి కిరణ్, పులిజాల శివ, భిక్షమయ్య, యాదగిరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దుబ్బతండాలో మట్టలతో ప్రార్థనలు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని బాపూజీనగర్ దుబ్బతండా వద్ద విశ్వాస పరిచర్య ప్రార్థన మందిరంలో ఆదివారం మట్టల ప్రార్థనను నిర్వహించారు. ముందుగా మట్టలతో దుబ్బతండాలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు ధీరావత్ హన్యానాయక్, రమాబాయి పాల్గొన్నారు.

దేవరకొండ : పట్టణంలోని షాలోం ఆశ్రమ చర్చి ఆధ్వర్యంలో మట్టల ఆదివారం(పామ్ సండే) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ ఆషేర్ క్లారిటన్, డాక్టర్ రత్నం మాట్లాడారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

విద్యారంగ పరిరక్షణకు యూటీఎఫ్ కృషి


యూటీఎఫ్ జెండా ఆవిష్కరిస్తున్న కృష్ణారెడ్డి

చింతపల్లి : ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణతో పాటు ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం టీఎస్‌యూటీఎఫ్ కృషి చేస్తుందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం టీఎస్ యూటీఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఉపాధ్యాయులు తమ వంతు బాధ్యతతో పని చేస్తూ హక్కులసాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా కార్యదర్శి కోట్ల యాదగిరి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పల్లా మధుసూదన్ రెడ్డి, జిల్లా సాంస్కృతిక కన్వీనర్ గిరి యాదయ్య, జిల్లా యఫ్ డబ్ల్యూయఫ్ కమిటీ సభ్యుడు శ్రీరాములు, డివిజన్ మండలాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి పశ్య పద్మ

మిర్యాలగూడ అర్బన్ : అఖిల భారత కిసాన్ సభ 30వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి పశ్య పద్మ పిలుపు నిచ్చారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశం తరువాత అనంతరం వాల్ పోస్టరును విడుదల చేసిన అనంతరం ఆమె మాట్లాడారు. ఈనెల 15, 16, 17వ తేదిలలో తమిళనాడు రాష్టంలోని నాగపట్నంలో జరిగే జాతీయ మహాసభలకు దేశ వ్యాప్తంగా రైతులు హాజరవుతున్నారని అన్నారు. రైతుల సమస్యలపై మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యచరణను రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి సంధ్య, కోశాధికారి నరేంద్ర ప్రసాద్, మెడ్చల్ జిల్లా కార్యదర్శి నిమ్మల నర్సింహ్మా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, నాయకులు బిల్లా కనకయ్య, ఎండీ సయిద్, లింగానాయక్, జిల్లా యాదగిరి, రామలింగం, వెంకన్న, పద్మ, వెంకట్‌రెడ్డి, శాంతి, అంజమ్మ, రాములమ్మ, దాసు, జమిల్ తదితరులు పాల్గొన్నారు.

రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన


రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న నాగరాజు కుటుంబ సభ్యులు

మిర్యాలగూడ టౌన్ : తన భర్త నాగరాజును పోలీసులు, మిల్లర్లు కొట్టడం వల్ల ఆసుపత్రి పాలయ్యాడని ఆదివారం అతని భార్య, పిల్లలు మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మిల్లర్లకు పోలీసులు అండగా నిలిచి రైతులపై దాడికి పాలప్డారని ఆరోపించారు. మిల్లర్లు, పోలీసులు కొట్టడం వల్లే నాగరాజు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. నాగరాజును బలంగా కొట్టడంతో శ్వాస నరాలు దెబ్బతిన్నాయని అన్నారు. ఈ విషయంపై ఎస్ఐ మల్లికంటి లక్ష్మయ్యను వివరణ కోరగా.. పోలీసులు నాగరాజును కొట్టలేదని.. దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. మిల్లు యాజమానులు, బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని.. క్షేత్రస్థాయిలో విచారణ చేపడుతున్నామని తెలిపారు.

మిల్లు వద్ద గొడవ చేసిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించాం

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి రోడ్డులో గల సూర్య తేజ రైస్‌మిల్లు వద్ద మద్యం మత్తులో గొడవ పడుతుండగా వారిని అదుపు చేసే సమయంలో శివనేని నాగరాజు అనే వ్యక్తి న్యూసెన్స్ చేస్తూ నేలపై కూర్చోవడం జరిగిందని, ఆ వ్యక్తికి ఆస్తమా ఉందని తెలియడంతో తామే అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించినట్లు మిర్యాలగూడ రూరల్‌సీఐ పీఎన్‌డీ ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12న బాధలాపురం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు సుబ్బారెడ్డిగూడెంకు చెందిన నూనె నర్సింహ్మకు సంబంధించిన హెచ్ఎంటీ ధాన్యం కొనుగోలు చేయాలని, లేకపోతే పెట్రోలు పొసుకొని ఆత్మహత్య చేసుకుంటానని బెదిరిస్తున్నారని, మిల్లర్ రంగనాథ్‌ను కొట్టడంతో పాటు ఇరు వర్గాల వారు గొడవ పడుతున్నారని, ఎస్ఐకి ఫోన్ కాల్ వచ్చిందని తెలిపారు. దీంతో బ్లూ కోట్ సిబ్బంది ఘటన స్థలం వద్దకు పంపగా గొడవ పడ్డారు. గొడవ పడిన ఇరు వర్గాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పూర్తి స్థాయిలో విచారణ చేసి బాధ్యులైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత


మాడుగులపల్లి : సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న కొండేటి మల్లయ్య


పెద్దవూర : లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న పబ్బు యాదగిరిగౌడ్

మాడుగులపల్లి : మం డలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధితులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లయ్య పంపిణీ చేశారు. ధర్మాపురం, గోపాలపురం గ్రామాలకు చెందిన చెందిన బోడ పార్వతమ్మకు రూ.60వేలు, బోడ లక్ష్మీకి రూ.33వేలు, వీరబోయిన నర్సమ్మకు రూ.27వేల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యా యి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు

పెద్దవూర : మండల కేంద్రానికి చెందిన పాకాల అంజయ్య, బాలకృష్ణ, రాజవరపు నవీన్‌లకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పబ్బు యాదగిరిగౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట లక్ష్మయ్య కర్నాటి పద్మారెడ్డి, ఎండీ.హైమద్‌అలీ, జానీవియా, కిలారి మురళీయాదవ్, కోట అంజి, జమీల్, షరీఫ్, మాధవరావు, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ల పితామహుడు బీపీ మండల్


మిర్యాలగూడ టౌన్ : బీసీ హాస్టల్‌లో మండల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు


దేవరకొండ : నివాళులర్పిస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద బీసీ రిజర్వేషన్ల పితామహుడు బీపీ మండల్ వర్ధంతిని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులుగౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఈ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుణగంటి వెంకన్న గౌడ్, వడ్డబోయిన సతీష్‌కుమార్, కర్నాటి శివరామకృష్ణ తదితరులున్నారు. అలాగే నాగార్జున నగర్‌లోని గల మహాత్మాజ్యోతిరావ్‌పూలే గురుకుల పాఠశాలలో బీపి మండల్ 43వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆ పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్‌కుమార్, బీసీ మహిళ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు మురళియాదవ్, జ్వాల వెంకటేశ్వర్లు, సురేష్, సుమన్; సురేష్, బాబు, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని రామచంద్రాగూడెంలో బీసీ బాలుర హాస్టల్‌లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీపీ మండల్ 43వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బంటు వెంకటేశ్వర్లు, జ్వాల వెంకటేశ్వర్లు, ఉరిబండి శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ నాయకుడు, దోనేటి శేఖర్, నక్క నాగరాజు, వంశీ, సైదులు, శ్రీనివాస్ ఉన్నారు.

దేవరకొండ : పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీపీ మండల్ 43వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, బాషానాయక్, శ్రీను, వెంకటయ్య, .దశరథంగౌడ్, లక్ష్మణ్, రవిప్రసాద్, తదితరులున్నారు.


మిర్యాలగూడ టౌన్ : బీసీ గురుకుల పాఠశాలలో..

ఘనంగా హనుమాన్ మహాభోగ్


చింతపల్లి తండాలో భోగ్ నిర్వహిస్తున్న గిరిజనులు

పెద్దవూర : మండలంలోని చింతపల్లితండా గ్రామంలో శనివారం రాత్రి హనుమాన్ మహాభోగ్ బండార్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తండాలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో వెంకటేశ్వరస్వామి, గురుదత్తా పూజలు నిర్వహించారు. గిరిజన సంప్రదాయం ప్రకారం తండాలోని ప్రతి ఇంటి నుంచి తీసుకువచ్చిన నైవేధ్యాలతో బోగ్ నిర్వహించారు. ఆలయ పురోహితుడు రాయప్రోలు మురళీకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ జటావత్ రాంకుమార్, పంతునాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవినాయక్, మాజీ ఎంపీటీసీ జ్యోతికృష్ణ, తండావాసులు సోమనాథ్, బాలాజీ, పాండు, ముని, సూర్య, నాను తదితరులు పాల్గొన్నారు.

దళిత వాడల్లో సాధువుల సహపంక్తి భోజనం


సహపంక్తి భోజనం చేస్తున్న సాధువులు

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని బాధలాపురం దళితవాడను వీర హనుమాన్ జయంతి సందర్భంగా వచ్చిన సాదువులు ఆదివారం సందర్శించారు. అనంతరం సాదు పరివార్ అధ్యక్షుడు నివాసానంద స్వామి, శివరుద్ర స్వామి, సత్యనారాయణ స్వాములు దళిత కుటుంబాలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వాస్తు సిద్ధాంతి, విశ్వహిందూ జిల్లా సహా కార్యదర్శి మామిడి సత్యనారాయణ, రాష్ట్రీయ శివాజీ సేనా అధ్యక్షులు తాడోజు శ్రీనివాసాచారి, శివాజీ హిందూ ఉత్సవ సమితి సభ్యులు పగడాల క్రాంతికుమార్, వంశీ, శ్రీకాంత్, నాగరాజు, మణి, ప్రశాంత్ ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం : ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని దుగ్గెపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దాన్యం కొనుగోలు కేంద్రాల్లో మద్దతు దరతో పాటుగా సన్న రకం ధాన్యానికి కింటాకు రూ.500బోనస్ అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అశోక్ కుమార్, పెద్దిరెడ్డి నరోత్తం రెడ్డి, దూళిపాళ రాంచంద్రయ్య, చిలుక మట్టారెడ్డి, శంకర్, పరికె సైదులు, మహిళ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

భవన నిర్మాణ సంఘం నూతన కమిటీ ఎన్నిక

నల్లగొండ టౌన్ : పట్టణంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ జిల్లా ఏడో మహాసభలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా పల్లా దేవేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడిగా దోటి వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సకినాల అంజయ్య, ఉపాధ్యక్షుడిగా గుండె రవి, నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నూనె వెంకటేశ్వర్లు, సహయ కార్యదర్శులుగా రెవల్లి యాదయ్య, బెల్లం శివయ్య, అలమోని మల్లయ్య, కోశాధికారిగా ఈద రాములు, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా 46మందిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పల్లా దేవేందర్‌రెడ్డి మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులకు ఆన్‌లైన్ విధానం రద్దు చేసి, పెండింగ్ లో ఉన్న క్లైమ్‌లను వెంటనే మంజూరు చేయాలని తెలిపారు. సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 21, 22తేదీల్లో రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.


మాట్లాడుతున్న పల్లా దేవేందర్‌రెడ్డి

30ఏళ్ల తరువాత ఒకే వేదికపై..


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

త్రిపురారం : మండలంలోని నీలాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991-1992 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆత్మీయ సమ్మేళనానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారంతా 30 ఏళ్ల తరువాత ఒకే వేదికపై కలుసుకోవడంతో వారి ఆనందాలకు అవదులు లేకుండా పోయాయి. ఆనాడు బడిలో చేసిన అల్లరి, మదర స్మృతులను తలచుకొని పాఠశాల మొత్తం కలియదిరుగుతూ ఆనందంతో సంతోషంగా గడిపారు. అందరి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆనాటి, ఈనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యా సాగర్, సూర్యనారాయణ. జాఫర్, వెంకటయ్య, యోగానంద్, నారాయణ రెడ్డి, కలిమెల నాగయ్య, జానీమియా, సాగర్ రావు, గంగాదర్ విద్యార్థులు పాల్గొన్నారు.